క్లుప్తంగా

సమయం ఆసన్నమైంది.. ఆలోచించండి



మాట్లాడుతున్న రామనాథంబాబు

ఇంకొల్లు (చినగంజాం): మే 13న జరిగే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీని గెలిపిద్దామని మాజీ డీసీఎంఎస్ చైర్మన్ రావి రామనాథంబాబు అన్నారు. మండలంలోని సూదివారిపాలెం గ్రామంలో ఆయన శుక్రవారం రాత్రి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమం కోసం జగన్‌కు ఓటు వేయాలని, పర్చూరు అసెంబ్లీకి యడం బాలాజీని, బాపట్ల పార్లమెంట్‌కు నందిగం సురేష్‌ను గెలిపించాలని ఆయన వారిని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ గోరంట్ల శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ కట్టిబోయిన నాగేశ్వరరావు, గొర్రుముచ్చు సుబ్బారావు, జాజుల కోటేశ్వరరావు, బుర్ల నాగేశ్వరరావు, పాలపర్తి వెంకటేశ్వర్లు, నరసయ్య, గుగ్గిలం శ్రీనివాసరావు, యద్దనపూడి హరిప్రసాద్ పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ చేసిన నందిగం సురేష్



మజ్జిగ పంపిణీ చేస్తున్న ఎంపీ అభ్యర్థి సురేష్

పర్చూరు (చినగంజాం): పర్చూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పర్చూరు బొమ్మల సెంటర్‌లో నిర్వహిస్తున్న మజ్జిగ చలివేంద్రాన్ని శుక్రవారం బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి నందిగం సురేష్ సందర్శించి పాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పర్చూరు పర్యటనకు వచ్చిన ఆయన చలివేంద్రాన్ని చూసి ప్రజలకు తాను కూడా మజ్జిగ పంపిణీ చేయాలనే తన ఉత్సుకతను తీర్చుకున్నాడు. మజ్జిగ పంపిణీ చేస్తున్న రోటరీ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు నాగబైరు శ్రీనివాసరావు, పంబి సదానందరెడ్డి, రోటరీ సభ్యులు కోట శ్రీనివాసరావు, తోకల కృష్ణమోహన్, పాబోలు ఉదయభాస్కర్, గడిపాటి శ్రీనివాసరావు, పాబోలు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

418 మద్యం బాటిళ్లు పట్టివేత

చినగంజాం: అక్రమంగా నిల్వ ఉన్న మద్యం బాటిళ్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల నేపథ్యంలో చినగంజాం రొంపేరు వద్ద మద్యం సీసాలు పట్టుకున్నట్లు ఎస్సై ఎం శ్రీనివాసరావు తెలిపారు. ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్‌తో కలిసి 418 క్వార్టర్ బాటిళ్లను రొయ్యల చెరువు షెడ్డులో మద్యం పట్టుకున్నట్లు ఆయన తెలిపారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన

బల్లికురవ: సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు, స్వేచ్ఛగా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని బాపట్ల అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్ అన్నారు. శుక్రవారం సాయంత్రం బల్లికురవ, గుంటుపల్లి, నక్కబొక్కలపాడు గ్రామాల్లోని పోలింగ్ బూత్‌ల వద్ద ఆయన పరిశీలించారు. సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక బందోబస్తుతో పాటు వెబ్ కెమెరాలు, ఏర్పాటు చేశామని ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచెయ్యవద్దని రాజకీయ పార్టీలకు సూచించారు. ఈయన వెంట ఎస్సై రవిశంకర్ రెడ్డి ఉన్నారు.

నవరత్నాలతో ప్రతి ఇంటా సంతోషాల వెల్లువ



ప్రచార రథంపై నుంచి మాట్లాడుతున్న అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి



వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న ఆదిలక్ష్మి



వృద్ధురాలితో మాట్లాడుతున్న పుష్పావతి

- అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి
- జోరుగా ఎన్నికల ప్రచారం
- పాల్గొన్న కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులు

సంతమాగులూరు (అద్దంకి)/అద్దంకి: వైఎస్సార్ సీపీ అధికారంలోకి వస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని అద్దంకి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి పేర్కొన్నారు. ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలోని మిన్నెకల్లు, ఏల్చూరు గ్రామాల్లో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందిన ఫలాల గురించి వివరించారు. 13న జరగబోయో ఎన్నికల్లో నన్ను, ఎంపీగా నందిగం సురేశ్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా హనిమిరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధికి కేరాఫ్‌గా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నిలిచిందన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా పేద బడుగు బలహీన వర్గాల వారిని తమ కాళ్లపై తాము నిలబడే విధంగా పథకాలు రూపొందించి అమలు చేసిందని చెప్పారు. ఆర్థిక చేయూత నివ్వడంతో పేదలు ఆర్థికాభివృద్ధి సాధిస్తారని చెప్పారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని సంక్షేమ పథకాలతో ప్రజలను సోమరులను చేస్తున్నారని విమర్శించిన కూటమి, నేడు ఎందుకు అమలుకు సాధ్యం కాని సూపర్ సిక్స్ పథకాలతో ముందుకు వచ్చిందో తెలుసుకోవాలన్నారు. అభివృద్ధి అంటే ప్రజలంతా ఆర్థికాభివృద్ధి సాధించడమేనన్నారు. సీఎం జగన్ చేసేదే చెప్తాడు.. చేయలేనిది చెప్పడన్నారు. అలా చెప్తే ఎప్పుడో సీఎం అయ్యేవాడని గుర్తు చేశారు. ప్రజలంతా బాగా గుర్తు పెట్టుకుని సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి పాలించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా ఫ్యాన్‌గుర్తుపై ఓటేయాలని పిలుపునిచ్చారు. ప్రచార కార్యక్రమంలో ఆయన వెంట కైపు సుష్మ, స్థానిక నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

➤ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డిని, ఎంపీ అభ్యర్థి నందిగం సురేశ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పానెం ఆదిలక్ష్మి కోరారు. ఆమె తన భర్త హనిమిరెడ్డికి మద్దతుగా మండలంలోని వెంకటాపురం గ్రామంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు, జెడ్పీటీసీ, వివిధ హోదాల్లో ఉన్న నేతలు పాల్గొన్నారు.

బల్లికురవలో..

బల్లికురవ: చంద్రబాబు అండ్‌కో వలంటీర్ సేవలను నిలుపుదలతో అవ్వాతాతల పింఛన్‌లకు విద్యార్థులకు, రైతులకు, మహిళలకు అందాల్సిన డీబీటీ అందకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారని హనిమిరెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని కూకట్లపల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ప్రచారంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, గ్రామ సర్పంచ్ ఇప్పల అయ్యప్పరెడ్డి, స్థానిక నేతలు చింతల శ్రీనివాసరావు, బోళ్ల ఏడుకొండలు రెడ్డి, జాన్‌డీర్ సుబ్బారెడ్డి, గోగులమూడి మల్లారెడ్డి, సురభి మేరిబాబు, ప్రభాకర్, ఇప్పల రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి మండలం చెరువుకొమ్ముపాలెంలో హనిమిరెడ్డిని గెలిపించాలని అసెంబ్లీ అభ్యర్థి హనిమిరెడ్డి సతీమణి ఆదిలక్ష్మి, అద్దంకి పట్టణం, 18వ వార్డులో వైఎస్సార్ సీపీ నాయకుడు నరసింహారెడ్డి సతీమణి పుష్పావతి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరికలు



నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరిన సూరేపల్లి టీడీపీ కుటుంబాలు

జే.పంగులూరు: మండల పరిధిలోని పంగులూరు దళిత కాలనీకి చెందిన 30 కుటుంబాలు టీడీపీ వీడి శుక్రవారం వైఎస్సార్ సీపీలోకి చేరారు. వీరు గ్రామ వైఎస్సార్ సీపీ నాయకుడు రావూరి శ్రీను ఆధ్వర్యంలో పార్టీలోకి చేరగా, అద్దంకి ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజులు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి, పంగులూరు గ్రామంలో వైఎస్సార్ సీపీ పార్టీకి అత్యధిక మెజారిటీ వచ్చే విధంగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ గెలుపునకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, వైఎసాసర్ సీపీ పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీ గెలుపుకోసం పనిచేయాలి

బల్లికురవ: ముఖ్యమంత్రి జగనన్న అందిస్తున్న ప్రజారంజక పాలనకు ఆకర్షితులై గ్రామాల వారీగా డీపీపి నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరుతున్నారని ఆ పార్టీ అద్దంకి అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి సోదరుడు నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని సూరేపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు అంకాల్ రెడ్డి ఆధ్వర్యంలో గోగులమూడి వీరాంజనేయులు గుర్రాల మణికంఠ, బొంతు శింగరకొండ, శ్రీనివాసరావు, నాగయ్య, దొడ్డలక్ష్మీ నారాయణ, కొమ్మాలపాటి కోటేశ్వరరావు, రాజు, తమ్మా బ్రహ్మారెడ్డి, దొడ్డా రాఘవ, తుమ్మల నాని తదితరులు పార్టీలో చేరారు. వీరందరికి పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు.

అద్దంకి రూరల్: పట్టణానికి చెందిన 5,7,11 వ వార్డులకు చెందిన 9 కుటుంబాలు నాగూర్ మీరావలి ఆధ్వర్యంలో శుక్రవారం పార్టీ కార్యాలయంలోబ వైఎస్సార్ సీపీ నాయకుడు నరసింహారెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో షేక్ బాజీ, షేక్ రఫీ, షేక్ బాషా, షేక్‌పెద్ద ఖాశిం, షేక్ వలి, బికారి, బీబీ కుటుంబ సభ్యులు ఉన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ

చీరాల: ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరుతూ శుక్రవారం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సాయుధబలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కార్యక్రమంలో చీరాల సబ్ డివిజన్ పరిధిలో ఎన్నికలకు సంబంధించి శిక్షణ పొందుతున్న ట్రైనీ ఐపీఎస్ అధికారులు శివం, వికాస్ మీనా, వికాస్ యాదవ్‌లు పాల్గొన్నారు. చీరాల ఒన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబేద్కర్ భవన్, గడియార స్తంభం సెంటర్, మార్కెట్ సెంటర్, నల్లగాంధీబొమ్మ సెంటర్, ముంతావారిసెంటర్, ఆర్డీవో కార్యాలయం, దండుబాట రోడ్డు, హరిప్రసాద్‌నగర్, పేరాల గేటు సెంటర్, చీరాల ఆర్టీసీ బస్టాండ్ మీదగా సాగింది. కార్యక్రమంలో ఒన్‌టౌన్ సీఐ పి.శేషగిరిరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు అండగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం



కార్యక్రమంలో మాట్లాడుతున్న అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్



కార్యక్రమంలో భారీగా హాజరైన ఆర్యవైశ్య మహిళలు

- చీరాలలో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనంలో వెంకటేష్
- ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కరణం బలరాం, కొణిజేటి రోశయ్య మనుమడు మౌర్య, శిద్దా సుధీర్

చీరాల: ఆర్యవైశ్యులకు అండగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఉంటుందని చీరాల వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్‌లు అన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక ది కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ కళ్యాణ మండపంలో చీరాల నియోజకవర్గ ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య మనుమడు మౌర్య, టీటీడీ బోర్డు మెంబర్ శిద్దా సుధీర్, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్, ఆయన సతీమణీ కరణం గీత హాజరై మాట్లాడారు. ముందుగా ఎమ్మెల్యే కరణం బలరాం మాట్లాడుతూ చీరాలను వ్యాపార రంగంలో ముందుకు తీసుకెళ్లడంలో ఆర్యవైశ్యుల పాత్ర ఎంతో ఉందన్నారు. వస్త్ర రంగాన్ని మరింతగా అభివృద్ధి చేశారన్నారు. వస్త్ర వ్యాపారంతో పాటు పలు వ్యాపార రంగాల్లో కూడా ఆర్యవైశ్యులు ముందున్నారన్నారు. వారికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తామన్నారు. ఆర్యవైశ్యులకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. గత ఎన్నికల్లో ఆర్యవైశ్యులు కరణం కుటుంబానికి అండగా ఉన్నారన్నారు. మళ్లీ రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలన్నారు. గత ఐదేళ్లుగా చీరాలలో వివాదాలు లేకుండా ప్రశాంత వాతావరణం కల్పించామన్నారు.

ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు..

అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభివృద్ధికి ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అర్హతే ప్రామాణికంగా అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించారన్నారు. ప్రభుత్వం అందించే పథకాలు అందని కుటుంబం లేదని, ప్రతి కుటుంబానికి ఏదో ఒక పథకం ద్వారా లబ్ధి పొందిందన్నారు. ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఆర్యవైశ్యులు అండగా ఉండి తనను ఆశీర్వదించాలన్నారు. అలానే బాపట్ల ఎంపీగా నందిగం సురేష్‌కు ఓటు వేసి గెలిపించాలన్నారు. కొణిజేటి మౌర్య, శిద్దా సుధీర్‌లు మాట్లాడుతూ చీరాల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన కరణం వెంకటేష్‌కు అందరూ అండగా నిలవాలన్నారు. ఎన్నికల్లో ఆయనకు ఓటు వేసి గెలిపించాలన్నారు. రానున్న కాలంలో చీరాల నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ చిమటా సాంబు, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కౌన్సిలర్ చీమకుర్తి బాలకృష్ణ, వేముల చంద్రశేఖర్, తులాబందుల సురేష్, శీరాం వేణుగోపాల్, తిరువీధుల రవికుమార్, బాంబే సురేష్, చేబ్రోలు బాబాజీ, గుంటూరు మాధవరావు, చిన్ని లీలాధరరావు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల ప్రభుత్వం ఇది



ఓటు అభ్యర్థిస్తున్న శాంతిప్రియ



వృద్ధురాలితో మాట్లాడుతున్న సుధారాణి



రామన్నపేటలో స్థానికులతో గోరంట్ల సుధారాణి, శాంతిప్రియ

వేటపాలెం: సీఎం జగన్ మోహన్‌రెడ్డి బడగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాల్పడ్డారని ఎమ్మెల్యే కరణం కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని రామన్నపేట పంచాయతీ రావూరిపేటలో కరణం వెంకటేష్‌కి మద్దతుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరించి ప్రభుత్వంలో పేద కుటుంబాలకు జరిగే మేలు, అభివృద్ధిని గురించి వివరించారు. చీరాల అభ్యర్థిగా పోటీ చేస్తున్న కరణం వెంకటేష్‌ను ఎమ్మెల్యేగా గెలిపించు కోవడం ద్వారా మన చీరాల నియోజక వర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసుకోవచ్చని వెంకటేష్ సతీమణి కరణం గీత, ఎమ్మెల్యే కరణం బలరా మకృష్ణమూర్తి కుమార్తె గోరంట్ల సుధారాణి పేర్కొన్నారు. ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా కరణం వెంకటేష్‌ను, ఎంపీగా నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరారు.



ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

వెంకటేష్ గెలుపు కోసం బైక్ ర్యాలీ

చీరాల రూరల్: వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ గెలుపు కోరుతూ ఐఎల్‌టీడీ టెక్నిషియన్స్ యూనియన్, వర్కర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం తోటవారి పాలెం నుంచి ఈపురుపాలెం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎల్‌టీడీ టెక్నిషియన్స్ యూనియన్ నాయకుడు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు షేక్ కబీర్, డేగల వెంకటేశ్వరరావు, దేవరపల్లి కుమార్‌బాబు, గుమ్మడి చిన్నబాబు అబ్బుల్లాలు మాట్లాడారు. ఎమ్మెల్యే కరణం బలరాం చీరాలను ఎంతో అభివృద్ధి చేశారని, ఈఎన్నికల్లో కరణం వెంకటేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని చెప్పారు.



సంక్షేమ ప్రభుత్వాన్ని సాధించుకుందాం



చిమటవారిపాలెంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న యడం హరిత

- జోరుగా వైఎస్సార్ సీపీ శ్రేణుల ప్రచారం
- జగనన్నకే మా ఓటు అంటున్న జనం
- ఎన్నికల ప్రచారంలో బాలాజీ కుటుంబ సభ్యులు

కారంచేడు/మార్టూరు/చినగంజాం/యద్దనపూడి: సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్లీ సాధించుకుందామని వైఎస్సార్ సీపీ శ్రేణులు ఉత్సాహంగా ప్రచారం నిర్వహించారు. ఈనెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా యడం బాలాజీని, ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్‌ను గెలిపించేందుకు ఫ్యాన్ గుర్తుపై మీ ఓట్లు వేయాలని వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన కారంచేడు రంగయ్యపేట, చినవంతెన సెంటర్, నడిం బజారు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పేద ప్రజల అభ్యున్నతికి జగన్ మోహన్‌రెడ్డి తీసుకున్న అనేక నిర్ణయాలతో దేశం గర్వించదగిన రీతిలో రాష్ట్రం నిలిచిందన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, తేళ్ల చింపిరమ్మ, దగ్గుబాటి రామన్న, నంగలం పిచ్చియ్య, నక్కల గోపి, సతీష్, పోతిన వాసు, మైలా సంజీవ, ఊటుకూరి రమేష్, కుంబా సుజాత, షేక్ మస్తాన్, కోడూరి అంజి, గువ్వల నారాయణ, ముతకన రాజేష్, గొట్టిపాటి పున్నయ్య, పాదర్తి వెంకటరత్నం, షేక్ మీరయ్య, సుబ్రమణ్యం, స్థానిక నేతలు పాల్గొన్నారు.



మార్టూరులో ఉపాధి కూలీలను ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



దుద్దుకూరులో ప్రచారం నిర్వహిస్తున్న యడం లక్ష్మి

➤ వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని యడం బాలాజీ సతీమణి పోలూరు. చిమటావారిపాలెలంలో యడం హరిత ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ముప్పల రాంబాబు, దొడ్డా రవి, ఎంపీటీసీ షేక్ ఖాసింవలి, గనిపిశెట్టి రామకృష్ణ, కుంచనపల్లి వీరనారాయణ, రాంబాబు, చిమటవారిపాలెం సర్పంచ్ గనిపిశెట్టి వెంకాయమ్మ, గనిపిశెట్టి రమేష్‌బాబు, శ్రీనివాసరావు, వాసుబాబు, వెంకట్రావు, తమ్మలూరి ఏసమ్మ, గల్లా రోశయ్య, పోలూరి ఆదియ్య పాల్గొన్నారు.

➤ జేసీఎస్ మండల కన్వీనర్ యార్లగడ్డ శ్రీకాంత్ కారంచేడు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో చిరంజీవి, పాపారావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. మండలంలోని కేశవరప్పాడు గ్రామంలో పార్టీ సినియర్ నాయకుడు గోగినేని సతీష్



కారంచేడులో ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు

బాబు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంను నిర్వహించారు. కార్యక్రమంలో చిరుముల రాంబాబు, పుట్టగంటి నందీశ్వరరావు, చిరుమల జగదీష్, గ్రామస్తులు పాల్గొన్నారు. మండలంలోని జరుబులవారిపాలెం గ్రామంలో గ్రామ సర్పంచ్ మాదాసు కుమారి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ తొలగతోటి చంద్రమ్మ, మాజీ సర్పంచ్ తోటకూర శ్రీనివాసరావు, వార్డు సభ్యులు ప్రచారం నిర్వహించారు.

➤ పర్చూరు మండలంలోని ఉప్పుటూరు గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటికి తిరుగుతూ పర్చూరులో యడం బాలాజీని, బాపట్ల పార్లమెంట్‌లో నందిగం సురేష్‌ను గెలిపించుకుందాం అంటూ వారు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యర్రాకుల తిరుమలేశ్వరరావు, నల్లగొర్ల వెంకటరావు, మూలంరాజు కుమారస్వామి, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

➤ మార్టూరులో మండల ఎస్సీ సెల్ కన్వీనర్ అట్లూరి సుకుందరావు, కార్యక్రమంలో ఎంపీపీ భుక్యా శాంతిభాయి, ఉప సర్పంచి కాకోలు రామారావు, అట్లూరి సుకుందరావు, సులేమాన్, కరిముల్లా వలి, కార్యక్రమంలో ఎంపీపీ భుక్యా శాంతిభాయి, ఉప సర్పంచి కాకోలు రామారావు, అట్లూరి సుకుందరావు, సులేమాన్, కరిముల్లా వలి తదితరులు పాల్గొన్నారు. రాజుపాలెం గ్రామంలో వేల్పుల పోలురాజు, తిరుపతి వెంకట విష్ణు, ఆనంగి సత్యనారాయణ, కోలలపూడి గ్రామంలో మాజీ సర్పంచి కందిమళ్ల వెంకటేశ్వర్లు , సూరగాని గంగారావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు